గట్టుప్పల్ - ఇడికూడ రోడ్డు విస్తరణ

- రూ.30కోట్ల నిధులు మంజూరు
- తొలగనున్న ప్రయాణికుల ఇబ్బందులు

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రం నుంచి చండూరు మండలంలోని ఇడికూడ గ్రామం వరకు ఉన్న సింగిల్ రోడ్డుకు ఎట్టకేలకు మహర్దశ కలుగనుంది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చొరవతో సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించేందుకు ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఏళ్లుగా ఆయా గ్రామాల ప్రజలు సింగిల్‌రోడ్డుతో నానా ఇబ్బందులు పడుతూవస్తున్నారు. ఈ రోడ్డు వర్షాలకు గుంతలమయంగా మారి అధ్వానంగా మారడంతో వివిధ పనుల నిమిత్తం చండూరు మండల కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వెళ్లడానికి 25కిలోమీటర్ల మేర గంటకు పైగా సమయం పడుతుంది. ఇక ఆర్టీసీ బస్సులు రోడ్డులోని గుంతలతో సమయానికి రాక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక డబుల్ రోడ్డుకు నిధుల మంజూరు కావడంతో ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు నిధుల మంజూరు కావడంతో ఇక ఆర్‌అండ్‌బీ అధికారులు టెండర్ ప్రక్రియకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులకు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టనున్నారు.


గట్టుప్పల్ నుంచి ఇడికూడకు వెళ్లే రోడ్డు

సీఆర్‌ఎఫ్ నిధులు రూ.30కోట్లు మంజూరు..

చండూరు మండలంలోని ఇడికూడ గ్రామం నుంచి గట్టుప్పల్ మండల కేంద్రం వరకు డబుల్‌రోడ్డుగా మార్చేందుకు సీఆర్‌ఎఫ్ (సెంట్రల్ రోడ్ ఫండ్) నుంచి రూ.30కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో పనుల ప్రారంభానికి అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. టెండర్ ప్రక్రియకు ఇప్పటికే సంబంధిత అధికారులు ప్రణాళిక తయారు చేశారు. రోడ్డు పనులు ముగిస్తే ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఇటు చౌటుప్పల్, నల్లగొండ, చండూరు ప్రాంతాలకు త్వరగా చేరుకునే అవకాశం ఉండడంతో పాటు సమయం ఆదా కానుంది. కాని ప్రభుత్వం మంజూరు చేసిన రూ.30కోట్ల నిధులు సరిపోతాయా.. లేదా అనేది ప్రజాప్రతినిధులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొదటగా గట్టుప్పల్ మండల కేంద్రం నుంచే రోడ్డు పనులు ప్రారంభించాలని, అదే విధంగా మరో రూ.15కోట్ల వరకు నిధులు అదనంగా మంజూరు చేయించి డబుల్‌రోడ్డు విస్తరణతో పాటు మండల కేంద్రంలో సీసీరోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

టెండర్ ప్రక్రియ కొనసాగుతుంది

గట్టుప్పల్ మండల కేంద్రం నుంచి చండూరు మండలంలోని ఇడికూడ గ్రామం డబుల్ రోడ్డు పనులకు టెండర్ ప్రక్రియలో ఉంది. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం. రోడ్డు విస్తరణకు ప్రభుత్వం రూ.30కోట్ల నిధులు మంజూరు చేసింది.

– వర్ష, ఆర్‌అండ్‌బీ ఏఈ

నిధుల మంజూరు హర్షణీయం



గట్టుప్పల్ నుంచి ఇడికూడ వరకు వెళ్లే రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు నిధుల మంజూరు కావడం హర్షణీయం. అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంత్రి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. మొదటగా గట్టుప్పల్ మండల కేంద్రం నుంచి పనులు ప్రారంభించాలి. మరో రూ.15కోట్లకు పైగా నిధులు మంజూరు చేస్తే మండల కేంద్రంలో సీసీరోడ్లు, డబుల్ రోడ్డ పనులు పూర్తి కానున్నాయి.

– కర్నాటి వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు



గట్టుప్పల్ మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు. రోడ్డు పనులు పూర్తి అయితే ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారు.

– సామల యాదయ్య, కాంగ్రెస్ నాయకుడు

వరినారులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కేతేపల్లి : వరినారు సాగులో రైతులు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టి తెగుళ్ల నుంచి కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం సూచించారు. శనివారం మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో వరినారు మడులను సందర్శించి సంరక్షణపై రైతులకు పలు సూచనలు చేశారు. అధికారుల సూచనల మేరకు నారుమడిలో సరైన జాగ్రత్తలు పాటిస్తే నాణ్యమైన నారు సిద్ధమవుతుందన్నారు. నారు తీయడానికి వారం రోజుల ముందు సెంటు నారుమడికి 160గ్రాముల 3జీ కార్బోఫ్యూరాన్ గుళికలు వేయాలని సూచించారు. ఏఓ వెంట రైతులు పర్వతాలు, హరీష్, సంజీవ, వెంకట్రాములు తదితరులు ఉన్నారు.


రైతులకు సూచనలు చేస్తున్న ఏఓ పురుషోత్తం

బ్యాంకు ఉద్యోగులకు ఘన సన్మానం


నూతన మేనేజర్‌ను సన్మానిస్తున్న ఖాతాదారులు

మర్రిగూడ : మండలంలోని లెంకలపల్లి ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్న ఎం.రూపశ్రీ నాగర్‌కర్నూల్ జిల్లాకు, క్యాషియర్ జి.చిన్న నరసింహుడు గద్వాల్‌కు బదిలీపై వెళ్తుండడంతో శనివారం స్థానిక బ్యాంక్‌లో ఖాతాదారులు సన్మానించారు. అదే విధంగా వారితో పాటు నూతనంగా బ్రాంచ్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన జగదీష్‌రెడ్డిని సైతం సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంక్ నూతన మేనేజర్ జగదీష్‌రెడ్డి మాట్లాడారు. ఖాతాదారులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దామెర ఉత్తరయ్య, కోరె సత్తయ్య, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కుక్కలకు టీకాలు వేయించాలి

నల్లగొండ టౌన్ : పెంపుడు కుక్కలకు టీకాలను వేయించడం ద్వారా రేబీస్ వ్యాధి నుంచి రక్షణ పొందాలని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ వి.శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సందర్భంగా స్థానిక బహుళార్థక పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పశువైద్యశాలలో టీకాలను అందుబాటులో ఉంచినందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెంపుడు కుక్కలను క్రమం తప్పకుండా టీకాలు వేయించడం, ఊర కుక్కలను నిర్మూలించడం ద్వారా రేబీస్ వ్యాధిని అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీకాంత్, కౌన్సిలర్ సమీ ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం


నకిరేకల్ : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం చేసిన తోటి ఉపాధ్యాయులు

చిట్యాల : మండలంలోని వనిపాకల జెడ్పీహెచ్ఎస్‌లో బదిలీపై వెళ్తున్న పలువురు ఉపాధ్యాయులకు శనివారం ఆ పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు రాపోలు శ్రీనివాస్, జి.సరిత, ఇమామ్ కరీం, శోభారాణిలను పాఠశాల హెచ్‌ఎం బాణాల శ్రీనయ్యాచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు పాఠశాల, విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దంతూరి సైదులుగౌడ్, గంపల రవీందర్‌రెడ్డి, కవిత నర్సింహాచారి, విజయ, నజీర్ ఉన్నిసా, జ్యోతి, గ్రామ మాజీ సర్పంచ్ మేడి లింగమ్మనర్సింహ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని కడపర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులపై వెళ్తున్న ఉపాధ్యాయులను శనివారం పాఠశాలలో హెచ్‌ఎం ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పదోన్నతిపై వెళ్లిన వారిలో పి.రామలింగయ్య, కె.చంద్రారెడ్డి, యాకుబ్‌అలీ, వెంకన్న, వెంకటయ్యను సన్మానించారు. అనంతరం పాఠశాలకు నూతనంగా విచ్చేస్తున్న ఉపాధ్యాయులు పద్మ, పుష్పలత, సతీష్, నాగరాజులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్, ఉపేందర్, పవన్, శివ తదితరులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు

కేతేపల్లి : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ఉద్యోగి ఎక్కడ పనిచేసినా అక్కడి ప్రజల్లో ఆదరణ, గుర్తింపు తప్పక లభిస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుత్తా మాధవరెడ్డి అన్నారు. మండలంలోని కొర్లపహాడ్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పనిచేసి బదిలీ వెళ్తున్న కోట వెంకటయ్య వీడ్కోలు కార్యక్రమంలో శనివారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం లాజరు, పాఠశాల హెచ్‌ఎం స్వరూప, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కె.సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల : వనిపాకల జెడ్పీహెచ్ఎస్‌లో సన్మానం పొందిన ఉపాధ్యాయులు


కేతేపల్లి : వెంకటయ్య దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పీడీ గిరిబాబుకు ఘన సన్మానం

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని పాతబస్తీ జేబీఎస్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న బొమ్మపాల గిరిబాబు పదోన్నతి పొంది స్థానిక బొట్టుగూడ హైస్కూల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో గిరిబాబుకు శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిబాబుకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

నల్లగొండ టౌన్ : బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్జీ కళాశాల ఎదుట గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి బాబూ జగ్జీవన్‌రామ్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశ ఉపప్రధానిగా ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కత్తుల షణ్ముఖకుమార్, బొర్ర సుధాకర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, దున్న యాదగిరి, మాచర్ల జగ్జీవన్, పాలడుగు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో..

భారత ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ఎన్జీకళాశాల వద్ద గల విగ్రహానికి టీఎన్‌జీఓ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, ప్రధాన కార్యదర్శి జే.శేఖర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు డీవీ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేపూరి నర్సింహాచారి, పట్టణ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య, కె.దశరథ, వంగూరు విజయకృష్ణ, సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

నల్లగొండ : భారత మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పట్టణంలో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్జీ కాలేజీ సమీపంలో గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, పాశం రాంరెడ్డి, జూకూరి రమేష్, జూలకంటి సైదిరెడ్డి, గోలి రవి, నంద్యాల వీరబ్రహ్మానందరెడ్డి, పోలె జయకుమార్, బోగరి రాంబాబు, గురిజ వెంకన్న, వెంకట్‌రెడ్డి, గాలి నాగరాజు, మామిడి కార్తిక్, కంచర్ల ఆనంద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పట్టణంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు రెముడాల మధు, ఇమ్మడి వెంకన్న, వరకాంతం శ్రీనువాస్‌రెడ్డి, చిట్యాల రవి, ఏళ్ల శేఖర్, దేవనక పెద్దులు, బోడ శ్రీను, జిట్ట భిక్షం, జిట్ట శేఖర్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ టౌన్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


నల్లగొండ : విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి

నకిరేకల్ : పట్టణంలో భారత మాజీ ఉపప్రధానీ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ ఉత్సవ కమిటీ చైర్మన్ మాచర్ల సైదులు మాదిగ, నాయకులు పూజర్ల శంభయ్య, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, చౌగోని శ్రీను, గడ్డం స్వామి, బానోతు వెంకన్న, నకిరేకంటి అంజయ్య, గోసుకొండ రమేష్, ధనశేఖర్, గుణగంటి రాజు, యాదగిరి, పన్నాల రంగమ్మ, గోలి పద్మ, వరికుప్పల జానకి తదితరులు ఉన్నారు.

పీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో..

బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నకిరేకంటి వెంకన్న, పెరుమాండ్ల నాగరాజు, రాజేష్, నిరంజన్, సాలయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.


నల్లగొండ టౌన్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీఎన్‌జీఓ నాయకులు


చిట్యాలలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


నకిరేకల్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సతీమణి పుష్ప

శ్యామాప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి

నల్లగొండ టూటౌన్ : జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. దేశం కోసం, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, పకీరు మోహన్‌రెడ్డి, పోతెపాక లింగస్వామి, దర్శనం వేణు, దాయం భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం మహేష్, పగిడి మహేష్, దుబ్బాక సాయి తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ టూటౌన్ : శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

శ్యామాప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మైల నర్సింహ, బీజేవైఎం కన్వీనర్ గరిషే నరేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంజి వివేకానంద, రాచకొండ మల్లేష్, మైల పరమేష్, రెడాపాక రాజశేఖర్, నీల నర్సింహ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

కనగల్ : మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఏక్ పెడ్ మాకే నామ్ అమ్మపేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని దొరేపల్లిలో తన తల్లితో కలిసి మొక్క నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. మొక్క అమ్మ పేరుతో నాటుకుని దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం, మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, ఖైరగోని శేఖర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మాదగోని ఏడుకొండలు, మాదగోని సైదులు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మాదగోని బాలకృష్ణ, మాదగోని నరేందర్, సముద్రాల రమేష్, బక్క శివయ్య, మాదగోని రవి, అశోక్, దాసరి శ్రీధర్, రాజు, చందు, చింటూ, కిన్నెర యాదయ్య, చంద్రయ్య, భిక్షం పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ మండల నాయకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాస్ దివాస్ పక్ష ఉత్సవాలల్లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు, జిల్లా కార్యదర్శి వేధాంతం గోపీనాథ్, భవనం మధుసూదన్ రెడ్డి, మాదగోని నరేందర్‌గౌడ్, అక్కెనపల్లి సతీష్, కర్నాటి శేఖర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల : గుండ్రాంపల్లిలో శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


కనగల్ : దోరేపల్లిలో తన తల్లితో కలిసి మొక్క నాటుతున్న మాదగోని శ్రీనివాస్‌గౌడ్


మునుగోడు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

యాదయ్య సేవలు మరువలేనివి

చండూరు(గట్టుప్పల్) : సీపీఎం నాయకుడు బండ యాదయ్య ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గట్టుప్పల మండలంలోని తేరట్‌పల్లి గ్రామానికి చెందిన బండ యాదయ్య(55) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని సుధాకర్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. యాదయ్య పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ, పేద ప్రజల కోసం ఎనలేని సేవ చేశారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు శివకుమార్, తేరట్‌పల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు మల్గే శ్రీశైలం, పగిళ్ల భిక్షం, నాయకులు కర్నాటి వెంకటేశం, శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

అడహక్ కమిటీని రద్దు చేయాలి

నల్లగొండ టూటౌన్ : మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా నూతన అడహక్ కమిటీ ఎంపికలో మత్స్యశాఖ జిల్లా అధికారి వెంకయ్య మత్స్యసొసైటీల హక్కులను కాలరాశారని, ఆ కమిటీని రద్దు చేయాలని ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అడహక్ కమిటీని రద్దు చేయాలని కోరుతూ శనివారం స్థానికంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మత్స్యకారుల హక్కులను మత్స్యశాఖ అధికారి పాతరేశారని ఆరోపించారు. పోటీలో 17మంది ఉంటే తనకు నచ్చిన 11మందిని మాత్రమే ఓటింగ్‌లో ఉంచి ప్రమోటర్లుగా ఎన్నికై నట్లు ప్రకటించడం దారుణమన్నారు. 17మందిని పోటీలో ఉంచి ఎక్కువ ఓట్లు వచ్చిన 11మందిని ప్రమోటర్లుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానంలో పోరాటం చేస్తామన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు తవిటి కృష్ణ, యాదయ్య, రాములు, ఈటెల వెంకటేశ్వర్లు, పిట్టల రామకృష్ణ, జి.రమేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

కట్టంగూర్ : అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ కార్యదర్శి బండ మల్లారెడ్డి కార్యాలయం ఎదుట సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది కారింగుల సైదులు, చెరుకు చంద్రయ్య, బొజ్జ నరేష్, నీలం రాంబాబు, కానుగు సైదమ్మ, సరోజ ఉన్నారు.

నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్, లైన్స్ నవ్య ఆధ్వర్యంలో శనివారం నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బిచినేపల్లి ప్రకాశ్ రావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నవ్య అధ్యక్షురాలు నెమరుగమ్ముల రమాదేవి, ప్రధాన కార్యదర్శి పద్మ, కోశాధికారి రగుణమ్మ, రామ్మోహన్‌రావు, సూర్యచంద్రరావు, చిక్కుల సుధాకర్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ : పట్టణంలో 11కేవీ విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 2గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏడీఈ నవీద్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు దారుపాషకాలనీ, భారత్ గ్యాస్‌ఏరియా, శంస్‌నగర్, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు, అందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం

నల్లగొండ : పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో ఆదివారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య హాజరవుతారని వారు తెలిపారు. ఉపాధ్యాయులంతా సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడిగా మునికుమార్


మునికుమార్

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని పాత బస్తీకి చెందిన పెరిక మునికుమార్ బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. శనివారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనకు పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. అనంతరం నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడుతున్న వారికి పదవులు వరిస్తాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతా ముత్యాల్‌రావు, పోతెపాక సాంబయ్య, దర్శనం వేణుకుమార్, చినమోని రాములు, దాయం భూపాల్‌రెడ్డి, వంగూరి రాఖీ, గడ్డం మహేష్, పిండి పాపిరెడ్డి తదితరులు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు చేపడుతున్న నాగేశ్వర్‌రావు

కేతేపల్లి : మండల ప్రత్యేక అధికారిగా సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ డి.నాగేశ్వర్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరి సహకారంతో మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ భవానీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నల్లగొండ : విద్యుత్ శాఖ డిస్కమ్‌లకు రూ.140కోట్ల ఉచిత విద్యుత్ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఆయన సీఎంకు, డిప్యూటీ సీఎంకు ఈ మెయిల్ ద్వారా లేఖలు పంపి వారికి విన్నవించారు. రజక, నాయీబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

చిట్యాల : మండలంలోని చిన్నకాపర్తిలో పలు వార్డుల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కంచర్ల వెంకట్‌రెడ్డి ఇటీవల ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులకు గ్రామంలోని విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో శనివారం విద్యుత్ సిబ్బంది గ్రామంలోని పలు వార్డుల్లో అవసరమైన చోట 13విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్, మాజీ గ్రామ ఉపసర్పంచ్‌లు ఆవుల రమేష్, రుద్రారపు శ్రీను, నాయకులు ఆవుల సుందర్, మెట్టు వెంకటేశం, వలిగొండ సత్యనా రాయణ, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నార్కట్‌పల్లి : విద్యుదాఘాతంతో ఓ గేదె మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని మాండ్ర గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు జక్కల యాదయ్య తన గేదెను గ్రామశివారులోని వ్యవసాయ బావి దగ్గర మేపుతుండగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న వైరుకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని, అధికారులు స్పందించి తనను ఆదుకోవాలని కోరారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

శాలిగౌరారం : హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల ముఖ్యనాయకుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, నాయకులు చాడ హతీష్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనువాసులు, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, రాములు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.